నిరుపేద యువతి వివాహానికి చేయూత

శ్రావణికి పుస్తె మట్టెలు అందజేస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ, టీమ్ సభ్యులు

మందమర్రి, నవంబర్ 16 : నెన్నెల మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువతి తలబోయిన శ్రావణి వివాహానికి మందమర్రి పట్టణంలోని పంచముఖి భవానీ టీమ్ సభ్యులు చేయూతనందించారు. భాగ్య-యాదగిరి కూతురు శ్రావణి వివాహం ఆదివారం జరుగనుండగా, ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పంచముఖి టీమ్ సభ్యులు పుస్తె, మట్టెలతో పాటు నూతన వస్త్రాలను సమకూర్చగా, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ స్వయంగా రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ పూజారి కృష్ణకాంతాచారి, శ్రీకాంతాచారి, పంచముఖి భవానీ టీం సభ్యులు ముస్కె మాధవి రాకేశ్, మమత సతీశ్, జ్యోతి రాజ్‌కుమార్, మర్రి స్రవంతి రామకృష్ణ, రాణి క్రాంతి దంపతులతో పాటు, శ్యామ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీలో చోటు

నియామక పత్రం అందిస్తున్న మల్రాజు శ్రీనివాసరావు

రెబ్బెన, నవంబర్ 16 : టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీలో బెల్లంపల్లి ఏరియా నుంచి ముగ్గురికి టీబీజీకేఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి చోటు కల్పించినట్లు బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు తెలిపారు. సిరిశెట్టి సత్యనారాయణ(టీబీజీకేఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి), కార్నాథం వెంకటేశం (టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు), రామగిరి శ్రీనివాస్ (టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు) నియమితులయ్యారు. కాగా, గోలేటి టీబీజీకేఎస్ కార్యాలయంలో శనివారం రామగిరి శ్రీనివాస్‌కు నియామక పత్రం అందించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మారిన వెంకటేశ్వర్లు, అలవేణి సంపత్, దారావత్ మంగీలాల్, మాంతు సమ్మయ్య, మెరుగు రమేశ్, విద్యాసాగర్, దుంపల బాపు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ బెల్లంపల్లి అధ్యక్షుడిగా అరుణ్‌ప్రసాద్

అరుణ్ ప్రసాద్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబర్ 16 : బీఆర్ఎస్వీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడిగా అరుణ్ ప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ విప్ బాల్క సుమన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆదేశాల మేరకు నియామకం చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ పటిష్టానికి కృషి చేయాలని చిన్నయ్య సూచించారు.

కుట్టు శిక్షణతో స్వయం ఉపాధి పొందాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్
- దేవాపూర్‌లో కుట్ట శిక్షణ, అక్షరాభ్యాస కేంద్రాలు ప్రారంభం

మహిళలకు ధ్రువపత్రాలు అందిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

కాసిపేట, నవంబర్ 16 : మహిళలు కుట్టు శిక్షణలో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి పొందాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. కాసిపేట మండలం దేవాపూర్‌లో జిల్లా వయోజన విద్యా శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి, స్త్రీ శక్తి లయన్స్ క్లబ్ ఆఫ్ దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ, అక్షరాభ్యాస కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే వినోద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, ఓరియంట్ సిమెంట్ కంపెనీ జీఎం కులకర్ణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్షరాస్యత, కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా మహిళలు తాము కుట్టు శిక్షణ పొందుతూ నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించడం జరుగుతుందన్నారు. కుట్టు శిక్షణ నైపుణ్యం పొందిన మహిళలకు స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అక్షరాభ్యాస కేంద్రాల ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో రాష్ట్రంలోనే కాసిపేట మండలం ముందుంజలో ఉండడం అభినందనీయమన్నారు. అనంతరం 100 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న వారికి ధృవపత్రాలు అందజేశారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కొంత మంది వయోజనులతో అక్షరాలు దిద్దించారు. అంతకుముందు కుట్టుశిక్షణ కేంద్రంలో మహిళలకు కుట్టు మిషిన్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కాసిపేట తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఓసీసీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతి రెడ్డి, ఎల్‌సీఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ గొంది వెంకట రమణ, మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్, నాయకులు భారతాని సతీశ్, మేరుగు పద్మ, శంకర్, డీఆర్పీలు బండ శాంకరీ, సువర్ణ, సుమన్, నారాయణ, శారధ, కోఆర్డినేటర్లు సంధ్య, ధనలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సౌకర్యాలు కల్పించాలి

కాగజ్‌నగర్, నవంబర్ 16 : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. కాగజ్‌నగర్ మండలం సీతానగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రబ్బాని, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి మనోహర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసీల్దార్ కిరణ్‌కుమార్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రసర్వే పరిశీలన..

కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఈద్గా కాలనీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట తహసీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్, నవంబర్ 16 : మండలంలోని వేంపల్లి, ముల్కల్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను మంచిర్యాల డీపీవో వెంకటేశ్వర్ రావ్ పరిశీలించారు. పారదర్శకంగా కుటుంబ వివరాల నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ప్రతిభ తదితరులున్నారు.

గూడెం ఆదాయం రూ.35,12,224

దండేపల్లి, నవంబర్ 16 : కార్తీక పౌర్ణమి సందర్భంగా గూడెం శ్రీ సత్యనారాయణస్వామి ఆలయానికి జాతర ద్వారా రూ.35,12,224 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆదాయం లెక్కించినట్లు పేర్కొనారు. మొత్తంగా హుండీ ద్వారా రూ.14,71,364, ప్రతాల ద్వారా రూ.13,26,000, లడ్డు, పులిహోర ద్వారా రూ.5,86,610, స్పెషల్ దర్శనాల ద్వారా రూ.84,350, వివిధ రసీదుల ద్వారా రూ.4,300, అన్నదానం రసీదుల ద్వారా రూ.39,600 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. అలాగే మిశ్రమ బంగారం 10 గ్రాములు, మిశ్రమ వెండి 1.100 కిలోలు, 13 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మదాయశాఖ నిర్మల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఎం రాజమౌళి, ఆలయ అర్చకులు గోవర్ధన సంపత్‌స్వామి, రెనవేషన్ కమిటీ సభ్యులు, శ్రీసత్యనారాయణ సేవా సమితి సభ్యులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 33 : మంచిర్యాల జిల్లాలో గ్రూప్ 3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మంచిర్యాల డీసీపీ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలో 38, బెల్లంపల్లి డివిజన్‌లో 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 15,120 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు. కేంద్రాల వద్ద ఉదయం 6 నుంచి సాయంత్రం 8 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

హాజీపూర్, నవంబర్ 16 : వేంపల్లి శివారులోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో గ్రూప్-3 కోసం ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని శనివారం ఆర్డీవో శ్రీనివాస్ రావ్, తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే, ఎస్ఐ గోపతి సురేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు మౌలిక సదుపాయాల ఏర్పాటు, తదితర అంశాలపై కళాశాల యాజమాన్యానికి పలు సూచనలు, సలహాలు చేశారు.

మందమర్రి, నవంబర్ 16 : గ్రూప్-3 పరీక్షల ఏర్పాట్లను మందమర్రి తహసీల్దార్ సతీశ్ కుమార్ సిబ్బందితో కలసి పరిశీలించారు. 2064 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానుండగా, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి తెలిపారు. ముందుగానే పరీక్షా కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల విరాళం

ఆశ్రమానికి విరాళం ఇస్తున్న అధికారులు

రెబ్బెన, నవంబర్ 16 : గోలేటిటౌన్‌షిప్‌లో గల న్యూ రెయిన్ బో ఓల్డ్ ఏజ్ హోమ్ వెల్ఫేర్ సొసైటీ వారికి రూ.20 వేల విరాళం అందించినట్లు టీజీఎన్పీడీసీఎల్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్ఈ ఆర్ శేషరావు తెలిపారు. సీఎండీ కార్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యోగుల వెల్ఫేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, అందులో భాగంగా ప్రతినెలా ఉద్యోగులు వారి జీతాల ద్వారా అనాథ, వృద్ధాశ్రమాలు, స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గోలేటిలోని వృద్ధుల ఆశ్రమానికి విరాళం అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏవో దేవిదాస్, డీఈ జీవరత్నం, ఏడీఈ ఫిరోజ్‌ఖాన్, ఏఈ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

భార్య, బ్యాంకు అధికారుల వేధింపులతో ఆత్మహత్య

తిమ్మాపూర్, నవంబర్ 16 : కట్టుకున్న భార్య, బ్యాంకు అధికారులు వేధించడంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎల్ఎండీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దండేపల్లికి చెందిన దామనపల్లి జగదీశ్ (34) మినీ ట్రక్కు వాహనం నడుపుకొంటూ కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లో భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో అవసరాల కోసం కరీంనగర్‌లోని యాక్సిస్ బ్యాంకులో కొంత పర్సనల్ లోన్ తీసుకున్నాడు. వాయిదాలు సరిగా చెల్లించకపోవడంతో అధికారులు వేధించసాగారు. దీంతో పాటు భార్య సైతం కుటుంబ విషయాల్లో వేధింపులకు గురిచేయడంతో తట్టుకోలేని జగదీశ్ 13న ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో తిమ్మాపూర్ మండలం అల్గునూర్ శివారులోని కాకతీయ కాలువ పక్కన చెట్ల పొదల్లో ఉరేసుకున్నాడు. అటుగా వెళ్లిన రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎల్ఎండీ ఎస్ఐ వివేక్, బ్లూకోల్ట్స్ సిబ్బంది నరేశ్, లక్ష్మీనారాయణ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా.. భార్య, బ్యాంకు అధికారి వేధింపులు తట్టుకోలేకనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్ లభించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివేక్ తెలిపారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

దండేపల్లి, నవంబర్ 16 : దండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం డీఆర్డీవో కిషన్ అధ్యక్షతన 14వ విడుత ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన వివరాలను ప్రజా వేదికలో చదివి వినిపించారు. మండలంలో రూ.2,54,07,602 పనులు జరుగగా, కూలీల వేతనాలుగా రూ.2,50,82,371, మెటీరియల్ రూ.3,25,231 చెల్లించినట్లు వివరించారు. ఐదు గ్రామాలకు రూ.6,507 రికవరీకి అధికారులు ఆదేశించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేంచంద్, మండల ప్రత్యేకాధికారి రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రసాద్, ఎస్సార్పీ దేవేందర్, అంబుడ్స్‌మన్ శివరాం, స్టేట్ మానిటరింగ్ టీం వేణు, ఏపీవో దుర్గదాస్, డీఆర్పీలు, ఉపాధిహామీ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

దండేపల్లి, నవంబర్16 : రాజుగూడ జీపీ పరిధి కుంటలగూడ(కట్ట)కు చెందిన మార్నేని పెద్ద భీమయ్య (49) సోలార్ విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందాడు. ఎస్ఐ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమయ్య తను కౌలుకు చేస్తున్న పొలానికి నీళ్లు పెట్టేందుకు ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వెళ్లి పొలం వద్ద చూశారు. పంట రక్షణకు వేసిన సోలార్ వైర్ తగిలి చనిపోయి ఉన్నాడు. కొడుకు మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బుయ్యారంలో కార్డెన్ సెర్చ్

వేమనపల్లి, నవంబరు 16 : మండలంలోని బుయ్యారం గ్రామంలో శనివారం చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామాల్లో తనిఖీలు చేసి, సరైన పత్రాలు లేని 33 బైకులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ గ్రామస్తులతో మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసమే కార్డెన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్కే న్యూటెక్ గని బీసీ సంఘం కమిటీ

శ్రీరాంపూర్, నవంబర్ 16 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ గనిపై శనివారం నిర్వహించిన సమావేశంలో సింగరేణి కాలరీస్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు ముస్కె సమ్మయ్య, జక్కుల సాగర్, బద్రి బుచ్చయ్య పాల్గొని గని నూతన కమిటీని నియమించారు. కన్వీనర్‌గా సిద్ధం అజయ్, కో-కన్వీనర్‌గా గుంపుల హనుమంత్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర నాయకులు సమ్మయ్య మాట్లాడుతూ.. సింగరేణిలో బీసీ ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల లక్ష్మణ్, పొగాకు రమేశ్ పాల్గొన్నారు.

పులి కాదు.. కుక్క!

మందమర్రి రూరల్, నవంబర్ 16 : శంకర్‌పల్లి సమీపంలోని కేకే-5 గని పరిసర ప్రాంతంలో శుక్రవారం రాత్రి పులి సంచరించినట్లు ఓ వార్త శనివారం కలకలం రేపింది. మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రత్నాకర్, మందమరి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సంతోష్, బీట్ ఆఫీసర్ రాజేశ్వరి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆనవాళ్లను సేకరించారు. అది పులి కాదు.. కుక్క అని తేల్చడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

విద్యుదాఘాతంతో ఐచర్ వ్యాన్ దగ్ధం

జన్నారం, నవంబర్ 16 : దేవునిగూడ గ్రామ సమీపంలో కడెం కెనాల్ కాలువపై నుంచి గడ్డి లోడుతో వస్తున్న ఐచర్ వ్యాన్‌కు ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ తీగ లు తగిలి వ్యాన్ పూర్తిగా కాలిపోయింది. పొనకల్ గ్రామానికి చెందన దుర్గం రవి తన ఐచర్ వ్యాన్ గడ్డి లోడుతో వస్తుండగా, విద్యుదాఘాతంతో మంటలు వ్యాపించాయి. డ్రైవర్ అప్రమత్తమై బయటకు దూకి ప్రాణాలలు కాపాడుకున్నాడు. ఫైరింజన్ వచ్చేలోపే పూర్తిగా కాలిపోయినట్లు ఫైర్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

కాసిపేట గురుకుల విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి, నవంబర 16 : కాళేశ్వరం జోన్‌స్థాయి క్రీడాపోటీల్లో కాసిపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ ఊట్ల సంతోష్‌కుమార్ తెలిపారు. ములుగు జిల్లా సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 11 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో 20 పతకాలతో పాటు అండర్-14 ఓవరాల్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. శనివారం కళాశాలలో విజేతలను ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పీడీ హరీశ్, పీఈటీ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

బెల్లంపల్లి, నవంబర్ 16 : సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ మంచిర్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలు శనివారం బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించారు. 16 మందితో పాటు, ముగ్గురు స్టాండ్‌బై క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు 23, 24 తేదీల్లో మెదక్ జిల్లా మాసాయిపేట్‌లో జరిగే తొమ్మిదో సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ దూట శ్రీధర్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కిరణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ బద్రి వెంకటేశ్, పీఈటీలు అల్లూరి వామన్, రాజశేఖర్, కోట యాదగిరి, సీనియర్ క్రీడాకారులు ఆఫ్రిన్, శివకుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ సందర్శన

మందమర్రి, నవంబర్ 16 : నో బ్యాగ్ డే సందర్భంగా మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో గల ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం గైడ్ టీచర్ భీంపుత్ర శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ప్లాంట్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్ రాజేశ్ విద్యార్థులకు పర్యావరణ హితమైన సౌర విద్యుత్ ఉత్పత్తిపై అవగాహన కల్పించారు. హెచ్ఎం శ్రీనివాస చారి, ఉపాధ్యాయులు ఇన్నారెడ్డి, రవి, ఉమ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

సూపర్ స్పెషాలిటీ దవాఖానకు శంకుస్థాపన

మంచిర్యాల అర్బన్, నవంబర్ 16 : మంచిర్యాల ఐబీ చౌరస్తాలో నిర్మిస్తున్న సూపర్‌స్పెషాలిటీ దవాఖానను రెండున్నరేళ్లలో అందుబాటులోకి తీసుకరానున్నట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు పేర్కొన్నారు. ఎన్‌హెచ్ఎం నిధులు రూ.23.75 కోట్లతో సమకూర్చిన 50 పడుకల క్రిటికల్ కేర్ బ్లాక్ నూతన భవన నిర్మాణానికి డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్‌తో కలిసి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఐసీయూతో పాటు, వెంటిలేటర్, ఇతర సదుపాయాలు ఉంటాయన్నారు. పూర్తి క్రిటికల్ కేర్ రోగులకు ఈ ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు దవాఖాన భవన నిర్మాణ పనులను 21న మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కతో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అనంతరం కాలేజ్‌రోడ్డు ఎంసీహెచ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మశానవాటిక పనులను పరిశీలించారు. అలాగే సాయింకుంటలోని స్పోర్ట్స్ మైదానం పక్కన రూ.40 కోట్లతో నర్సింగ్ కాలేజ్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ హరీశ్ చంద్రా రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ దావుద్ సులేమాన్, వైస్ ప్రిన్సిపాల్ రేఖ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫాతిమా జూలియట్ పాల్గొన్నారు.

హాజీపూర్, నవంబర్ 16 : మండలంలోని ముల్కల్ల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. డీపీవో వెంకటేశ్వర్ రావ్, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే, మైనింగ్ ఏడీ జగన్, మండలాధ్యక్షుడు తోట రవి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఒడ్డె బాలరాజు తదిలరులు పాల్గొన్నారు.

నస్పూర్, నవంబర్ 16 : మంచిర్యాలలోని చున్నంబట్టివాడ సాయి కుంటలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, బౌల్స్ అందజేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు.

సంవిధాన్ దివస్ పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 16 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో శనివారం సమతా భారత్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సంవిధాన్ దివస్ పోస్టర్లను విడుదల చేశారు. ఐక్య వేదిక, భారతీయ బౌద్ధ మహాసభ, సెంట్రల్ కమిటీ నాయకులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్షా భూమిలో 24న భారత రాజ్యాంగ దివస్ (సవిధాన్ దివస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కే లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని తెలిపారు. భారతీయ బౌద్ధ సభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, ఉపాధ్యక్షుడు వినేశ్ ఉప్రే, కార్యదర్శి పెరుగు ఆత్మారాం, నాయకులు సంతోష్, ప్రవీణ్, రిటైర్డ్ ఎస్ఐ దుర్గం తుకారం, హౌటుజి దుర్గే, కృష్ణాజీ జాడే, పెంటు, వినోద్, సుధాకర్ జాడి అశోక్, ప్రశాంత్ మసాదే తదితరులు పాల్గొన్నారు.

కోలిండియా పోటీల్లో సింగరేణి కీర్తి చాటాలి

మందమర్రి, నవంబర్ 16 : కోలిండియా పోటీల్లో సింగరేణి కీర్తిని చాటాలని క్రీడాకారులు, కళాకారులకు మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్‌లో ఒడిశాలోని సంబల్‌పూర్‌లో జరిగిన కోలిండియా బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మందమర్రి ఏరియా వర్క్‌షాప్‌లో ఎలక్ట్రికల్ ఫోర్‌మన్ వెంకటేశ్వర్లు గోల్డ్ మెడల్, కాసిపేట-2గని జూనియర్ అసిస్టెంట్ భాగ్యశ